ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 15-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖరీఫ్ సీజన్ లో సుమారు 148లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సాధించిందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.
2. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించింది. కాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఈ రోజు నామినేషన్ దాఖలు చేశారు.
3. హైదరాబాద్ లోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో ఎల్లుండి జరిగే 77 వ పాసింగ్ అవుట్ పరేడ్ లో 174 మంది ఐపీఎస్ ప్రొబేషనర్లు పాల్గొంటున్నారని NPA డైరెక్టర్ అమిత్ గర్గ్ చెప్పారు.
4. ఈరోజు ప్రపంచ చేతుల శుభ్రత దినం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే.... గా పాటిస్తున్నారు.

-----------------------------

**కాన్ఫరెన్స్**

ఖరీఫ్ లో ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సాధించిందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల పై ఈ ఉదయం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి ఆయన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి

మాట్లాడుతూ.. ఈ సీజన్ లో 148 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు దిగుబడి వచ్చిందన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నామన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**పీఎస్**

--------------------------

**బీజేపీ అభ్యర్థి**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థిని ప్రకటించింది. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షునిగా ఉన్న లంకల దీపక్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు.

**పీటీసీ హైదరాబాద్**

----------------------------

**నామినేషన్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మంత్రులు తలసాని యాదవ్, పద్మారావు గౌడ్ ,ఇతర ముఖ్య నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె వెంట ఉన్నారు.

**పీటీసీ హైదరాబాద్**

--------------------------

**హెల్ప్ లైన్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో, ఫిర్యాదుల పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో 1950 హెల్ప్‌లైన్ , జాతీయ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (NGRS) ను ఏర్పాటు చేశారు. 1950 హెల్ప్‌లైన్ ద్వారా ప్రజలు ఓటర్ల జాబితా, పోలింగ్

సెంటర్లు, ఎపిక్ కార్డులు, మోడల్ కోడ్ ఉల్లంఘనలు, ప్రలోభాల అంశాలు మొదలైన వాటికి సంబంధించిన సమాచారం పొందడమే కాకుండా, ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చు.

**పీఎస్**

---------------------

**NPA:**

హైదరాబాద్ శివరాంపల్లి లోని సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ (NPA) లో మౌలిక శిక్షణ పూర్తి చేసుకున్న 77 వ బ్యాచ్ ప్రొబేషనర్లు శుక్రువారం దీక్షాంత్ పెరేడ్ లో పాల్గొననున్నారు. వీరిలో 65 మంది మహిళలతో సహా 174 మంది IPS ప్రొబేషనర్లు ఉన్నారు. నేపాల్, భూటాన్, మాల్దీవ్స్ కు చెందిన మరో 16 మంది పోలీసు అధికారులు కూడా శిక్షణ ముగించుకున్నారు. సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్ దల్ జీత్ సింగ్ చౌధరీ ఈ పెరేడ్ ను పరిశీలించనున్నట్లు NPA డైరెక్టర్ అమిత్ గర్గ్ చెప్పారు. అకాడమీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రిప్టో, బ్లాక్ చెయిన్ లాంటి అత్యాధునిక సాంకేతిక అంశాలలో సవాళ్ళపై కూడా శిక్షణ పొందుపరిచినట్లు చెప్పారు. కాగా, ఈ ఏడాది అత్యధికంగా 35.63 శాతం మంది మహిళలు శిక్షణ ముగించుకున్నారు. బేసిక్ శిక్షణలో అన్నివిధాల ఉత్తమ పనితీరు ప్రదర్శించిన అంజిత్ A నాయర్ శుక్రవారం జరిగే పెరేడ్ కు నేతృత్వం వహిస్తారు.

**MSM & MSL**

---------------------

**పోషణ**

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తున్నారని బాలింత అఖిల తెలిపారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ - అఖిల**

**పీటీసీ ములుగు**

----------------------------------

**ట్రాక్టర్లు**

వ్యవసాయ పనుల కోసం నిత్యం ఉపయోగించే ట్రాక్టర్లపై GST తగ్గించటంతో ధరలు అందుబాటులోకి వచ్చాయి. రైతులు సొంతంగా ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ట్రాక్టర్ల అమ్మకాలు పెరిగాయని ఖమ్మం జిల్లా మహేంద్ర షోరూం సేల్స్ అధికారి హుస్సేన్ చౌదరి ఆకాశవాణి కి చెప్పారు.

గతంలో వ్యవసాయ పనులకోసం ట్రాక్టర్లు అద్దెకు తెచ్చేవాళ్లమని, ఇప్పుడు సొంతంగా కొన్నామని వడ్లకుంట గ్రామానికి చెందిన రైతు జొన్నలగడ్డ అప్పారావు, అనంతరం గ్రామ రైతు వడ్డే వెంకటేశ్వరరావు ఆకాశవాణితో మాట్లాడుతూ....

**SOUND BYTE – హుస్సేన్ చౌదరి**

**SOUND BYTE - జొన్నలగడ్డ అప్పారావు, వడ్లకుంట గ్రామం**

**SOUND BYTE - వడ్డే వెంకటేశ్వరరావు, అనంతరం గ్రామం**

**పీటీసీ ఖమ్మం**

--------------------------

**గాలికుంటు**

జగిత్యాల జిల్లాలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జగిత్యాల జిల్లా పశువైద్య శాఖ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రాజేందర్ అన్నారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ - రాజేందర్**

**పీటీసీ జగిత్యాల**

-----------------------------

**వైద్యశిబిరం**

పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కోసం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని చిర్రకుంటలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి సురేష్, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, మండల వైద్యాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా నెలరోజుల పాటు ఈ శిబిరాలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

**పీటీసీ ఆసిఫాబాద్**

--------------------------

**సదస్సు**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని, ఆర్థికంగా వృద్ధి చెందాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా  కలెక్టర్ ఎం హరిత సూచించారు. పల్లి మక్త గ్రామంలో జాతీయ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసే వైద్య శిబిరాన్ని, ప్రభుత్వ విప్  ఆది శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

**సౌండ్ బైట్ కలెక్టర్**

**పీటీసీ సిరిసిల్ల**

--------------------------

**వాతావరణం**

నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆయా

జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం కొనసాగుతోందని వెల్లడించింది.

**పీఎస్**

-------------------------

**దినోత్సవం**

ఈరోజు అంతర్జాతీయ గ్రామీణ మహిళల దినోత్సవం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వ్యవసాయం, ఆహార భద్రత, గ్రామీణ అభివృద్ధిలో పోషించే కీలక పాత్రను ఈ దినోత్సవం గుర్తించి, గౌరవిస్తుంది. గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వారి కృషిని గుర్తించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధిని మెరుగుపరచడంలో గ్రామీణ మహిళల సహకారాన్ని గుర్తించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2007లో ఈ దినోత్సవాన్ని ఆమోదించింది.

**డెస్క్**

----------------------

**గ్లోబల్ హ్యాండ్ వాష్**

ఈరోజు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే. చేతుల శుభ్రత పట్ల అవగాహన కల్పిస్తూ చేతులు సరిగ్గా కడుక్కోకపోతే వచ్చే వ్యాధుల గురించి ఈ రోజు వివరిస్తారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను జరుపుకుంటారు. 2008లో గ్లోబల్ హ్యాండ్వాషింగ్ పార్ట్నర్షిప్ సంస్థ దీనిని ప్రారంభించింది.

**డెస్క్**

-----------------------------